GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 13 -7-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రతి పథకం ప్రజల జీవితాల్లో మార్పులు చేస్తుంది
- 14.7 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మండల ఆఫీస్ కాంప్లెక్స్ కు శంకుస్థాపన
- మాద్గులపల్లి నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవంలో
- మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్


2లో

క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మాడుగులపల్లి: గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం ప్రజల జీవితాల్లో మార్పులు తేవడం కోసం నిరంతరం కృషి చేస్తుందని సినిమాటోగ్రఫీ, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి

# ఉక్కు పాదంతో డ్రగ్స్ సంస్కృతిని అణిచివేయాలి...!

- గౌడన్నల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది...!
- మాదకద్రవ్యాల నివారణకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి...!
- వికారాబాద్ లో ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ను ప్రారంభించిన మంత్రి...!
- రిసార్ట్ లపై ప్రత్యేక దృష్టి సారించి డ్రగ్స్ నివారణకు కృషి చేయాలి..!

4లో



# చెంచుల అభివృద్ధికి కాంగ్రెస్ పెద్దపీట వేస్తుంది...!

- శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్..!
- రూ.60లక్షలతో మల్టీ పర్పస్ సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన....!



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:**

చెంచుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, అందులో భాగంగానే చెంచు కాలనీ వాసుల నిమిత్తం బహుళార్థక సాధక కేంద్ర భవనం నిర్మాణం చేస్తున్నట్టు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని అనంతగిరిపల్లి చెంచు

మిగతా 2లో

# 14 మంది కంప్యూటర్ ఆపరేటర్లు, 21 మంది భూ భారతి ఆపరేటర్ల బదిలీ

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ): ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనుదీప్ దురిశెట్టి రెవెన్యూ శాఖ ప్రక్షాళన దిశగా చర్యలు చేపట్టారు. రెవెన్యూ శాఖ పరిధిలో ఒకే చోట చాలా కాలం నుండి పనిచేస్తున్న 14 మంది కంప్యూటర్ ఆపరేటర్లను 21 మంది భూ భారతి ఆపరేటర్లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించేందుకు గాను ఎన్నో ఏళ్లుగా ఒకే చోట పని చేస్తున్న వారిని బదిలీ చేస్తూ కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారు. రెవెన్యూ శాఖలో సిసిఎల్ఏ పరిధిలో టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్లు భూభారతి ఆపరేటర్లుగా పనిచేస్తున్న సిబ్బందిని బదిలీ చేసి రిలీవింగ్ జాయినింగ్ కు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత మండలాల తహసిల్దార్లకు ఆదేశాలు జారీ చేశారు.పాలనలో జవాబుదారీతనం పూర్తి పారదర్శకత దిశగా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. అత్యంత కీలకమైన రెవెన్యూ శాఖలో అన్ని స్థాయిల అధికారులు సిబ్బంది విధుల్లో అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు న్యాయం చేకూర్చాలనే నిబద్ధతతో నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు.

# గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



(మొదటి పేజీ తరువాయి)

పొన్నం ప్రభాకర్ లు అన్నారు. నల్గొండ జిల్లా, మాడుగులపల్లి మండల కేంద్రంలోని 60 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం 14.7 కోట్లతో నిర్మించే ఇంటిగ్రేటెడ్ మండల ఆఫీస్ కాంప్లెక్స్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రాజశేఖర్ రెడ్డి హయాంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించారని మళ్లీ అదే ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని అన్నారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి కూడ బిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలను ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించాలని అన్నారు. నలగొండ జిల్లాను తెలంగాణ రాష్ట్రంలోనే అభివృద్ధి పథంలో ముందుండే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా మంత్రులకు ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై మంత్రులకు ఘనంగా స్వాగతం పలికారు. స్థానికులు మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు మాకు ఎంతో ఆనందాన్ని కలిగించాయి. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ప్రభుత్వ కార్యాలయాల అన్ని ఒకే చోట సమీకరణతో మా అవసరాలు సులభంగా తీర్చబడతాయి. ఈ పథకాలు మా జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయి" అని కొనియాడారు... ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, కలెక్టర్ ఇలా త్రిపాఠి, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, ఎమ్మార్వో సురేష్ కుమార్ ఎంపీడీవో తిరుమల స్వామి, ఏపిఎం చంద్రశేఖర్, తాజా మాజీ జెడ్పిటిసి పుల్లెంల సైదులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు కట్టేబోయినా రామలింగయ్య యాదవ్, యువ నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి, కళ్ళ శ్రీనివాస్ రెడ్డి, సైదిరెడ్డి, యాదగిరి, ఎరుకల వెంకన్న, నరేష్, శ్రవణ్ కుమార్, ఉశయ్య, వేముల సందీప్, తదితర ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం సభను విజయవంతం చేయాలి

**నూతనకల్:( క్రైమ్ మిర్రర్) :** ఈనెల 14న తిరుమలగిరి మండల కేంద్రంలో నిర్వహించే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగకు మండలంలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి కోరారు. శనివారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నారని చెప్పారు. గత పది ఏళ్ళు రాష్ట్రాన్ని పాలించిన నాయకులు ఏనాడు ఒక్కరికి కూడా నూతన రేషన్ కార్డు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు.ప్రజా ప్రభుత్వం తిరుమలగిరిలో సోమవారం నిర్వహించే బహిరంగ సభలో రెండున్నర లక్షల మందికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నూతన రేషన్ కార్డులను అందజేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి సంక్షేమ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. ప్రజా సంక్షేమ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఉచిత విద్యుత్ సన్న బియ్యం పంపిణీ మహిళలకు వడ్డీ లేని రుణాలు తోపాటు నిరుద్యోగ యువత కోసం జాబ్ క్యాలెండర్ ప్రకటించి అన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తుందన్నారు. గత పాలకులు 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న నాడు బీసీలను ఈనాడు పట్టించుకోలేదని నేడు సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించి బీసీ పక్షపాతిగా నిలిచారని అన్నారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి అండగా నిలిచేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు బహిరంగ సభకు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో డిసిసి కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ప్రసాద్ రావు, ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్, సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, ఎస్టి సెల్ మండల అధ్యక్షులు మూడు శంకర్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, రామచంద్రు, లింగయ్య, చంద్ర రెడ్డి, రాజు నాయక్, లవకుశ, గంగయ్య, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## రోడ్డు పనులకు ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టండి : ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గాంధీనగర్ నుండి నాదర్గుల్ ప్రారంభమైన రోడ్డు పనులను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డుపనులకు అడ్డుగా ఉన్న చెట్లు, విద్యుత్ స్తంభాలను తొలగించేందుకు సంబంధిత ఫారెస్ట్, విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. రహదారి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి, ప్రజలకు త్వరితంగా అందుబాటులోకి తేవాలని అధికారులను ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ శాఖ, విద్యుత్ శాఖ అధికారులు, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డీఈ, ఏఈలు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, నాదర్గుల్ గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఆర్ఎన్ రెడ్డి నగర్లో డెంటల్ క్లినిక్ ప్రారంభోత్సవం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్7వ డివిజన్ ఆర్ ఎన్ రెడ్డి నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన జయాన్ డెంటల్ క్లినిక్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మీర్పేట్ కార్పొరేషన్ ఏడవ డివిజన్ మాజీ కార్పొరేటర్ సిద్దల బీరప్ప హాజరై ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ కార్పొరేటర్ బీరప్ప మాట్లాడుతూ మన కాలనీలో డెంటల్ క్లినిక్ ఏర్పాటు కావడం ఎంతో సంతోషమని, అదేవిధంగా ఈ రోజుల్లో డెంటల్ డాక్టర్స్ ఉపయోగం ఎక్కువగా ఉందని, పెరుగుతున్న జనాభా రీత్యా ఈ యొక్క క్లినిక్ల ప్రాముఖ్యత ఎక్కువ ఉందని తెలియజేశారు. యాదగిరి రెడ్డి, లక్ష్మీ నగర్ కాలనీ సెక్రటరీ నరేష్ రెడ్డి, సురేష్, మోహన్, వెంకటేష్ పాల్గొని ఈ యొక్క ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## బీసీ వర్గాల అభ్యున్నతి, ఆకాంక్షలకు చిరునామా కాంగ్రెస్ పార్టీ : కప్పాటి పాండురంగా రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం అనే విషయం నాడు మర్రి చెన్నారెడ్డి నేడు రేవంత్ రెడ్డిలు నిరూపించారని, వారి నిర్ణయం, కాంగ్రెస్ అభిమతం చరిత్రలో నిలిచిపోయే నిర్ణయాలని కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన మాటకు కట్టుబడి కులగణతో కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ హామీ అమలుచేసి బీసీ వర్గాల ఆశయాలకు న్యాయం చేస్తు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కాబినెట్ నిర్ణయం, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ కోటాకు ఆమోదం చారిత్రాత్మక నిర్ణయం దేశంలో ఎక్కడ లేనివిధంగా బీసీ రిజర్వేషన్లు అమలు చేయడం. 2018 పంచాయతీరాజ్ చట్టం సవరణ చేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, రిజర్వేషన్ల అమలును జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు చేస్తున్న అసత్యారోపణలు ప్రజలు పట్టించుకోరని బడుగులపై ప్రేమఉంటే ఇప్పటికైనా ప్రభుత్వానికి సహకరించాలని పాండురంగా రెడ్డి అన్నారు.

## చెంచుల అభివృద్ధికి కాంగ్రెస్ పెద్దపీట వేస్తుంది...!

కాలనీలో ప్రధాన మంత్రి జన్మాన్ పథకం కింద నిర్మించే బహుళార్థక సాధక కేంద్రం (మల్టీ పర్పస్ సెంటర్) భవన నిర్మాణానికి రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. చెంచు కాలనీ వాసుల వివిధ అవసరాల నిమిత్తం 60 లక్షల వ్యయంతో బహుళార్థక సాధక కేంద్రం భవనాన్ని నిర్మించడం జరుగుతుందన్నారు. భవన నిర్మాణంతో చెంచు కాలనీ వాసులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. వెనుకబడిన చెంచులకు డబుల్ బెడ్ రూములు మొదటి ప్రాధాన్యతలో ఇచ్చామన్నారు . ఇందులో భాగంగానే పూడూరు మండలం చెంచుపల్లిలో డబుల్ బెడ్ రూమ్ లిచ్చి ఇల్లు నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భవన ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి, ఆర్డీవో వాసు చంద్ర, తహసీల్దార్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పరిపాలన కాంగ్రెస్ తోనే సాధ్యం

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** ప్రజా పరిపాలన కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం అని మల్కాజ్గిరి ప్రాంతానికి చెందిన మాజీ కౌన్సిలర్లు ఎస్ఆర్ ప్రసాద్, పి చంద్రశేఖర్ లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ,ఎస్సీ, ఎస్టీలకు తగిన ప్రాధాన్యత కల్పించినందుకు మల్కాజ్గిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు శనివారం నేరేడ్మెట్ చౌరస్తా లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కేవలం కాంగ్రెస్తోనే సాధ్యమని పేర్కొన్నారు. బీసీలకు రాజ్యాంగపరంగా అన్ని హక్కులు కల్పించిన ఘనత కాంగ్రెస్ ది అని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని తెలిపారు. ఈ కార్యక్రమం లో పీసీసీ డెలిగేట్ పి. చంద్ర శేఖర్,ఆర్. చంద్ర శేఖర్, కుట్టి శ్రీను, గోకుల్ కుమార్, ప్రభ, బాల రాఘవన్, చిత్ర రాజలింగం, వర్కింగ్ ప్రెసిడెంట్



యాది, జనరల్ సెక్రెటరీ సెక్రెటరీ ప్రవీణ్ జాన్సన్, వైస్ ప్రెసిడెంట్ ప్రేమ్ కుమార్ చికోటి మహేష్, మోహన్,సోషల్ మీడియా ఇన్చార్జ్ కృష్ణ, రాజు, సాయి, నాయుడు, మధు రెడ్డి, నారాయణ రెడ్డి,శంకర్,భాష,అజయ్, రవీందర్, మురళి,బాల ప్రసాద్, నర్సింగ్ రావు, మనోజ్,మహిళా నాయకురాలు జనరల్ సెక్రెటరీ సుధా నాయుడు, మైథిలి,మల్లిక, విజయలక్ష్మి,కవిత,లక్ష్మి,సుధా పాల్గొన్నారు.

# రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే వరకు పోరాటం ? కేతూరి శివన్న

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ రిజర్వేషన్ అమలు చేయాలి ? గోపి రజక

**మహబూబ్నగర్, జూలై 12(క్రైమ్ మిర్రర్):** రజక నాయకులు 78 సం.లుగా ఎస్సీ రిజర్వేషన్ కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తూనే ఉన్నారు కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న,జిల్లా యూత్ అధ్యక్షులు బుద్దారం శివకుమార్ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్యనాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఒకే కులవృత్తి చేస్తున్న దోభీలను భిన్న రిజర్వేషన్లు కల్పించడం చాలా అన్యాయమని కాబట్టి కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని ఒకే రిజర్వేషన్ క్రిందకు తీసుకొచ్చి రజకులకు న్యాయం చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న మాట్లాడుతూ రజకుల చిరకాల వాంఛ ఐనా ఎస్సీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో లేవనెత్తిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు కాబట్టి తక్షణమే అసెంబ్లీలో తీర్మానం చేసి



కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేసి తెలుగు రాష్ట్రాలలో రజకుల సత్తా ఏంటో చూపెడతామని స్థానిక సంస్థల్లో మా ఓటుతో సమాధానం చెబుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సి.సతీష్ కుమార్, జిల్లా యూత్ కార్యదర్శి మనోహర్,పట్టణ గౌరవ అధ్యక్షులు యాదేశ్ కుమార్,పట్టణ ప్రధాన కార్యదర్శి మైబూబ్,పట్టణ కార్యవర్గ సభ్యులు నర్సిములు, లక్ష్మణ్, రాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను అనగదొక్క ప్రయత్నం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్

**రాజపేట, జూలై 12(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ అధ్యక్షతన ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తూ ఓసీల సంఖ్యను పెంచుకోవడం జరిగిందని బీసీ కులగణను పేరుతో 160 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి తప్పుల తడకగా బీసీల శాతాన్ని తక్కువ చేశారు. నిండు అసెంబ్లీలో బీసీల 42 శాతం అని తీర్మానం చేసి ఇప్పుడు ఆర్డినెన్స్ అని కొత్త డ్రామాకు తెర లేపారు, స్థానిక సంస్థలను ఎదుర్కొనే దమ్ము లేక ఆర్డినెన్స్ తీసుకురావడంతో న్యాయ పరమైన సమస్యలు తలెత్తి కోర్టుకు వెళితే స్థానిక సంస్థలను నిలిపివేయవచ్చు అనేటువంటి ఆలోచనతో ఆర్డినెన్స్ తీసుకురావడం జరిగింది.. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను ఒక ఆట వస్తువుగా పరిగణిస్తుంది, చివరికి కాంగ్రెస్ పార్టీ బీసీలకు మొండి చేయి ఇచ్చి తొండి చెయ్యి చూపెట్టింది.. రిజర్వేషన్ అమలు కావాలంటే తమిళనాడు రాష్ట్రం తరహా లో 9 వ షెడ్యూల్ లో చేర్చడం బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సెక్రెటరీ సంధిల భాస్కర్ గౌడ్, తాజా మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, యువజన అధ్యక్షుడు పల్లె సంతోష్ గౌడ్, జలసాధన సమితి అధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్, బీసీ సంఘం మండల నాయకులు గోపగాని యాదగిరి గౌడ్, మాజీ సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగుని ఉప్పలయ్య గౌడ్, పట్టణ అధ్యక్షుడు బెడిదే వీరేశం, ఆత్మ డివిజన్ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్ రెడ్డి, మహేంద్ర యువసేన మండల అధ్యక్షుడు బిళ్ళకుదురు రాజు పిఏసిఎస్ డైరెక్టర్ మరల నాగరాజు, సీనియర్ నాయకులు అంకతి సుదర్శన్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొమ్ము పాండ్, కర్రె కనకయ్య,గంధ మల్ల సురేష్, యువ నాయకులు వరివడ్ల బాలకృష్ణ, విష్ణు,మోత్కుపల్లి బాలకృష్ణ పాల్గొన్నారు





# సూర్య గిరి ఎల్లమ్మ ఆలయానికి వెళ్లే రోడ్డును త్వరగా పూర్తి చేయాలి

తుక్కుగూడ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందచేసిన కాంగ్రెస్ నాయకులు

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** తుక్కుగూడ మున్సిపాలిటీలోని రావిర్యాల నుండి తుక్కుగూడ వెళ్ళే ప్రధాన రొడ్డు,గత నెల రోజుల నుండి రోడ్డు మరమత్తులో ఉన్నందున వాహన ధరులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అలాగే శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవస్థానం కు వెళ్లే ప్రధాన రహదారి కావడంతో ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అతి తొందరగా రోడ్డును పూర్తి చేయాలని తుక్కుగూడ మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డికి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు. త్వరలో బోనాల ఉత్సవం రాభోతుండడంతో అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులు ఇబ్బందులు పడతారని కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోటగళ్ళ రాజ్ కుమార్, సౌకుంట్ల యాదయ్య , బోధ పాండురంగారెడ్డి, మునుగని రాజు, గోనమోని బాలరాజ్,ఎరుకలి రామస్వామి, తోడేటి గోవర్ధన్ రెడ్డి, నారాయణరెడ్డి బుసరా గారి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు యోధుడు దొడ్డ నారాయణ రావు మృతి బాధాకరం

ఎర్నేని వెంకటరత్నం బాబు

**కోదాడ, జులై 12 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండల కేంద్రానికి చెందిన సిపిఐ నేత, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, విప్లవ ధీరుడు, దొడ్డ నారాయణ రావు మృతి చాలా బాధాకరమని కోదాడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. శనివారం చిలుకూరు గ్రామంలో నారాయణరావు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దొడ్డ నారాయణ రావు గారు నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడ్డ మహోన్నతమైన వ్యక్తి, 1940వ దశాబ్దంలో నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, పోరాట పటిమగల వీరుడు, సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు ఉమ్మడి నల్గొండ జిల్లా సిపిఐ మాజీ కార్యదర్శి, చిలుకూరు మాజీ ఎంపీపీ దొడ్డ నారాయణరావు గారు ప్రజాసేవకే జీవితం అంకితం చేసిన వ్యక్తి నారాయణరావు అని అన్నారు. చిలుకూరు గ్రామం మరియు మండల అభివృద్ధిలో నారాయణరావు పాత్ర కీలకమన్నారు. గ్రామ సర్పంచిగా, ఎంపీపీగా,సింగిల్ విండో చైర్మన్ గా, బాధ్యతలు చేపట్టి పదవులకు వన్నె తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలని, ఆయన జీవితకాలం కొనసాగించిన పోరాట పటిమను ఆదర్శంగా చేసుకొని నేటి యువతీ యువకులు, కమ్యూనిస్టు యోధులు, కార్యకర్తలు, నాయకులు, ఆయన ఆశయాలను కొనసాగించాలని, మరోసారి కీర్తిశేషులు దొడ్డ నారాయణ రావు గారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢమైన సానుభూతిని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు, కోదాడ మున్సిపల్ మాజీ వార్డు కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు, డాక్టర్ నాగబండి శ్రీనివాసరావు, డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, వేమూరి విద్యాసాగర్, రావెల కృష్ణారావు, శేషు, మరియు ప్రజలు తదితరులు పాల్గొని వారికి ఘన నివాళులు నివాళులర్పించారు.



## ప్రజా పరిపాలన కాంగ్రెస్ తోనే సాధ్యం

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, జూలై 12(క్రైమ్ మిర్రర్):** ప్రజా పరిపాలన కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం అని ఉప్పల లింగస్వామి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ,ఎస్సీ, ఎస్టీలకు తగిన ప్రాధాన్యత కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కేవలం కాంగ్రెస్తోనే సాధ్యమని పేర్కొన్నారు. బీసీలకు రాజ్యాంగపరంగా అన్ని హక్కులు కల్పించిన ఘనత కాంగ్రెస్ ది అని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని అన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసిన రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ

**కూకట్ పల్లి, జూలై 12 (క్రైమ్ మిర్రర్) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రిమండలి తీర్మానించడంపై హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘాల జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో వివిధ సంఘాల బీసీ నాయకులు కలిసి చేసిన పోరాట ఫలితమే అని కొనియాడుతూ సంబంధిత చట్ట సవరణకు ఆర్డినెన్స్ జారీ చేసి బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు కల్పించాలన్న నిర్ణయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెల్ల హరికృష్ణ ధన్యవాదాలు తెలియజేశారు.



# ఉక్కు పాదంతో డ్రగ్స్ సంస్కృతిని అణిచివేయాలి...!



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** డ్రగ్స్ సంస్కృతిని సహించకుండా ఉక్కు పాదంతో అణిచివేయాలని రాష్ట్ర ప్రొహిబిషన్,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.శనివారం వికారాబాద్ పట్టణ కేంద్రంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ను శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్,శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, శాసనసభ్యులు కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో కలిసి మంత్రి జూపల్లికృష్ణారావు ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లికృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయితో పాటు ఇతర మాదకద్రవ్యాలను సరఫరా చేస్తున్న వారిని గుర్తించి కేసుల నమోదుతో కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందన్నారు.మాదక ద్రవ్యాలు ఎక్కడి నుండి సరఫరా అవుతుందనే విషయాన్ని పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్లక్ష్య వైఖరిని విడనాడి ఉమ్మడిగా కార్యాచరణ బద్ధంగా నిఘా పెట్టాలని మంత్రి సూచించారు.అవసరం అనుకుంటే ఇతర రాష్ట్రాల సహకారం కూడా తీసుకోవాలని మంత్రి సూచించారు.రాష్ట్ర వ్యాప్తంగా నిధులను కేటాయించి చెరువు కట్టల మీద,గుట్టల పైన,కాలువల పక్కన ఈత,తాటి,ఖజూరా వంటి చెట్లను పెంచేందుకు ప్రోత్సహించాలని మంత్రి తెలిపారు. ప్రతి గ్రామంలో మినిమం 5 ఎకరాల్లో చెట్లను నాటేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. హైదరాబాదుకు అతి సమీపంలో ఉన్న ఈ ప్రాంతం నుండి నీరా, కల్లును ఎగుమతి చేసే విధంగా ఎదగాలని తెలిపారు.కల్లు సేవించి మరణించిన సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కల్తీ కల్లు మూలంగా కూలి నాలి చేసుకుని పొట్ట నింపుకుంటున్న పేదలు బలి కాకూడదని చెప్పారు.కల్తీ కల్లు విక్రయానికి పాల్పడుతున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని మంత్రి తెలిపారు. గౌడన్నల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ భూముల్లో ఈత, తాటి వనాలను పెంచేందుకు ప్రభుత్వం యోచిస్తున్నట్లు ఆయన తెలిపారు. మాదకద్రవ్యాల నివారణకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి...!

**శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి...!**

ప్రజలకు హాని కలిగించే సంఘటనపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అద్దె భవనాల్లో కార్యాలయాలు నిర్వహించకుండా ఉండేదుగాను ఎక్సైజ్ శాఖకు అది నూతన పోతున్న భవనాలను నిర్మించుకోవడం శుభ సూచికమని ఆయన అన్నారు. కల్తీ కల్లు, మాదకద్రవ్యాల నివారణకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. రిసార్ట్ లపై ప్రత్యేక దృష్టి సారించి డ్రగ్స్ నివారణకు కృషి చేయాలి..!

**చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి..!**

సమాజ నాశనానికి డ్రగ్స్ ఎంతో కీడును కలిగిస్తున్నాయన్నారు.పల్లెల్లో కూడా డ్రగ్స్ వ్యాపిస్తున్నాయన్నాయని వాటిని అరికట్టేందుకు అధికారులు ప్రత్యేక నిఘా ఉంచాలని ఆయన తెలిపారు.అదేవిధంగా రిసార్ట్ లపై ప్రత్యేక దృష్టి సారించి డ్రగ్స్ నివారణకు అధికారుల కృషి చేయాలి అన్నారు.ముందుగా కార్యాలయ ఆవరణలో మంత్రి,సభాపతి,అధికారులతో కలిసి ఈత మొక్కలను నాటి నీరు పోశారు.ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ దశరథ్,సూపరింటెండెంట్ విజయ భాస్కర్,అదనపు కలెక్టర్ ఎం సుధీర్,డిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్,ఆర్డీవో వాసు చంద్ర, తాసిల్దార్ లక్ష్మీనారాయణ,ఎక్సైజ్ శాఖ సర్కిల్, సబ్ ఇన్స్పెక్టర్లు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ పరంగా మైనార్టీలకు అవకాశం కల్పించాలి

కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు -యండి. రహీం షరీఫ్

**సంస్థాన్ నారాయణపురం, జూలై 12(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు యండి.రహీం షరీఫ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి పాలనలో మైనార్టీలకు అన్ని విధాలుగా రిజర్వేషన్ ప్రకారం న్యాయం జరిగింది అని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో మళ్ళీ మనకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే రిజర్వేషన్ ప్రకారం న్యాయం



జరుగుతుంది అని ఆశాభావంతో అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం స్పందించి మైనార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీపై పెట్టుకున్న నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా ముస్లిం మైనార్టీలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసిలుగా ముస్లిం మైనార్టీల రిజర్వేషన్ ప్రకారం ఎన్నికల్లో పోటీచేయడానికి అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరుతున్నాను.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** మండల పరిధిలోని గుండూరు గ్రామానికి శివయ్య అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి స్థానిక నాయకుల ద్వారా తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బన్నే లక్ష్మయ్య, పోతరపల్లి కృష్ణయ్య, మెంట బీరప్ప, తుప్పల రాములు, మెంట వెంకటయ్య, మెంట మల్లేష్, శ్రీనివాసులు, నాగేంద్రం, మొకురాల పరుషరాములు, బాలస్వామి, జంగయ్య, సాయిలు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలతో మమేకమవుతున్న యువ నేత శివ చౌదరి

- ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు భరోసా గా నిలుస్తున్న కెపిహెచ్బి డివిజన్ యువ నాయకుడు



**కూకట్ పల్లి, జూలై 12 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కెపిహెచ్బి డివిజన్ పరిధిలో ప్రజల మద్దతు మీదే ఎదుగుదల సాధిస్తున్నరు యువ కాంగ్రెస్ నాయకుడు శివ చౌదరి. నియోజకవర్గ ప్రజల మధ్య ఉంటూ, సమస్యలు ఎదురైన ప్రతిసారీ "నేనున్నా" అనే నినాదంతో ముందడుగు వేస్తున్నారు. ప్రజా సేవకే ప్రాధాన్యత ఇస్తూ, రాజకీయ ప్రయోజనాలకంటే మానవీయ విలువలకు పెద్దపీట వేస్తున్న ఆయన ఇటీవల మరొకసారి తన పెద్దమనసును చాటుకున్నారు. ఇటీవల యువ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ప్రణతి తండ్రి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న శివ చౌదరి, వారి నివాసానికి స్వయంగా వెళ్లి పరామర్శించారు. కుటుంబానికి తక్షణ ఆర్థిక సాయం అవసరమని గుర్తించి, రూ.10,000 సాయం అందజేశారు. కుటుంబ సభ్యుల్లో ఒకరిగా కనిపిస్తూ, మాటలకంటే చేతలతో ముందుంటూ సేవా కార్యక్రమాల్లో నిమగ్నమవుతున్నారు. ఇంతకుముందు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్న దళితి రత్న అవార్డు గ్రహీత, ఎస్సీ ఎస్టీ ప్రెసిడెంట్ బాబ్జీ కుమార్‌కు హాస్పిటల్‌లో అత్యవసరంగా రూ.1,42,000 తన సొంత డబ్బుతో చెల్లించి, ఆసుపత్రిలో తగిన చికిత్స జరిగేలా చూసి కుటుంబ సభ్యుడిగా ఉన్నారు. ఈ విషయం పెద్దగా బయటపడకుండా, ప్రచారానికి దూరంగా ఉండే శైలిలో ఆయన సహాయాన్ని అందించారు. కులం, మతం, ప్రాంతం, పార్టీలకతీతంగా సహాయ హస్తం అందించడంలో శివ చౌదరి ముందుంటారు. సేవ కోసమే రాజకీయం అనిపించేలా ఆయన ఎదుగుతున్నారు. నియోజకవర్గంలో 'నేనున్నా నీకు' అనే మాటే ప్రజల నోళ్లలో నానుతోంది. క్రమంగా యువతలో విశ్వాసం పెంచుకుంటూ, కాంగ్రెస్ పార్టీకి మద్దతు పెంచేలా తన పాత్రను బలంగా నిలబెట్టుకుంటున్న ఆయన సేవా కార్యక్రమాలకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# విజయవంతమైన కంటి వైద్య శిబిరం

- ఐక్యత ఫౌండేషన్ ద్వారా వేల మందికి కంటి వైద్య పరీక్షలు
- నేటితో ముగియనున్న కంటి వైద్య శిబిరం
- ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కంటి సమస్యలను ప్రజలు నిర్లక్ష్యం చేయొద్దని, దానివల్ల శాశ్వతంగా కంటి చూపును కోల్పోయే ప్రమాదం ఉందని ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. ఐక్యత ఫౌండేషన్ శంకర నేత్రాలయ సంయుక్త ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని సీకేఆర్ ఫంక్షన్ హాల్ లో గత ఎనిమిది రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శనివారం ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షలతో కూడుకున్న వైద్యాన్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రెడ్డి ఉచితంగా అందించడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. గత ఎనిమిది రోజులుగా నిర్విరామంగా కొనసాగిన ఉచిత కంటి వైద్య శిబిరం నేడు ఆదివారంతో ముగియనుందని ఆయన తెలిపారు. ఐదు రోజులుగా 140 మంది కంటి శుక్లాల పేషెంట్లకు విజయవంతంగా సర్జరీ పూర్తి చేశారు. నియోజకవర్గంలోని నిరుపేదలను దృష్టిలో ఉంచుకొని గత సంవత్సర కాలంగా వెల్దండ, ఆమనగల్ పట్టణాలతో పాటు కల్వకుర్తి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి శిబిరాలతో పెద్ద ఎత్తున పేదప్రజల కంటి సమస్యల పరిష్కారంతో పాటు, వారికి కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తు, వందల మంది నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు, అవసరమైన వారికి ఉచిత కంటి అద్దాల పంపిణి చేస్తున్నామని చెప్పారు. ఇప్పటి వరకు మూడు మండలాల్లో ఏర్పాటు చేసిన ఉచిత కంటి శిబిరాలని 20వేల మందికి పైగా సందర్శించగా వారిలో 15వేల మందికి వరకు నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా 8వేల మందికిపైగా ఉచితంగా కంటి అద్దాల పంపిణి చేశామని, వీటితో పాటు 450 మంది వరకు నిరుపేదలకు ఉచితంగా కంటి శుక్లాల ఆపరేషన్లు విజయవంతంగా పూర్తిచేశామని, ఇంత పెద్ద ఎత్తున ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిభిరాలు నిరుపేదలకు కొత్త చూపునిస్తూ ముందుకు సాగుతున్నాయని కృష్ణారెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు, నరేందర్ గౌడ్, యూసుఫ్ బాబా, గణేష్, రఘు, యాదయ్య, శ్రీపతి, శేఖర్, రాఘవేందర్, శ్రీను, నాగిళ్ల శివ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టడానికే.. ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

- కానరాని పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి పట్టణ ప్రగతి
- స్థానిక ఎన్నికలు నిర్వహించాలనే ధ్యాస కాంగ్రెస్ పార్టీకి ఉందా...?
- బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లు దండుకోవాలని హడావుడిగా ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని ఆయన స్వగృహంలో స్థానిక నాయకులతో కలిసి జైపాల్ యాదవ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ హయాంలో చేసిన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ శిలాఫలకాలను తొలగించి కాంగ్రెస్ పార్టీ నాయకులు మళ్ళీ అదే స్థానంలో గతంలో మంజూరైన పనులకే మళ్ళీ శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు కల్వకుర్తి పట్టణంలోని 99 సర్వే నెంబర్లో గల ప్రభుత్వ భూమిలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ చేశారు. నిధులు కూడా మంజూరైన ఆసుపత్రికి మళ్ళీ కాంగ్రెస్ పార్టీ మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు హడావుడిగా శంకుస్థాపన చేయడం విడ్డూరంగా ఉందని జపాల్ యాదవ్ విమర్శించారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఎక్కడ అభివృద్ధి జరగడం లేదని పల్లె ప్రగతి పట్టణ ప్రగతిని కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విస్మరించిందని అన్నారు. తలకొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లి లో గ్రామస్తుల విరాళాలతో గ్రామపంచాయతీ ట్రాక్టర్ నడిపించారని పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేశారని.. ఇది దుర్మార్గమైన చర్య అని జయపాల్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. రైతులు ఎరువుల కోసం క్యూ లైన్ లో చెప్పులు పెట్టి వేచి చూడాల్సిన దుస్థితి నెలకొందన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా 80 శాతం మందికి రైతు భరోసా అందిందని అందులో కూడా పూర్తిస్థాయిలో జమ కాలేదని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా రైతుల రుణమాఫీ చేయడానికి రూ.50 వేల కోట్లు అవసరం ఉండగా పలుమార్లు క్యాబినెట్ మీటింగ్ పెట్టుకుని దానిని 19 వేల కోట్లకు కుదించారని దాంతో రైతు రుణమాఫీ కూడా అంతంత మాత్రమే జరిగిందని ఆరోపించారు. అసలు కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ధ్యాస ఉందా...? అని జైపాల్ యాదవ్ ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీలలో అర గ్యారెంటీ కూడా అమలు కాలేదని, 6 గ్యారంటీలు కచ్చితంగా అమలు చేసి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రూ.4వేలు పింఛను వికలాంగులకు రూ.6వేలు పింఛను, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకంలో లక్ష రూపాయలతో పాటు తులం బంగారం, చదువుకునే అర్హత గల ఆడపిల్లలకు స్కూటీ ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ పార్టీ ప్రజలను నమ్మించి మోసం చేసిందని జయపాల్ యాదవ్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి క్షేత్రస్థాయిలో వారికి అర్థమయ్యే రీతిలో వివరించి కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తామని, టిఆర్ఎస్ పార్టీ నాయకులు అత్యధిక స్థానాల్లో భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని జైపాల్ యాదవ్ చెప్పారు. సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మసత్యం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగం విజయ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, నాయకులు జంగయ్య, మనోహర్ రెడ్డి, సూర్య ప్రకాష్, సైదుల్ గౌడ్, తాహిర్ అలీ, బన్నె శ్రీధర్ తదితరులు ఉన్నారుమ్

# కైసర్ నగర్ టు బిహెచ్కె హౌసింగ్ సొసైటీలో 65 సెటర్ల వేలం పాట

- ఆసక్తి కలిగిన వారు రూ. 30 వేలు డిడి రూపంలో డిపాజిట్ చేయాలి
- టు బిహెచ్కె హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు తాదుల వేణు







**కుత్బుల్లాపూర్, జులై 12 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, గాజులరామారం డివిజన్ పరిధిలో గల కైసర్ నగర్ టు బిహెచ్కె హౌసింగ్ సొసైటీలో ఈనెల 15 తారీఖున 65 షేటర్లు వేలంపాట జరగనున్నట్లు టు బిహెచ్కె హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు తాదుల వేణు, జనరల్ సెక్రెటరీ ఎస్కే వలి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా టు బిహెచ్కె హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు తాదుల వేణు, జనరల్ సెక్రెటరీ ఎస్కే వలి మాట్లాడుతూ ఈ వేలం పాట ఈనెల 15న జరుగుతుందని, ఈ వేలం పాటలో సొసైటీ సభ్యులే కాకుండా ప్రతి ఒక్కరికి అవకాశం ఉంటుందని అన్నారు. కైసర్ నగర్ టు బిహెచ్కె హౌసింగ్ సొసైటీ లో65 షటర్లు ఉన్నాయని, ఈ వేలం పాట పాడేవారు టు బిహెచ్కె హౌసింగ్ సొసైటీ పేరు మీద రూ. 30000 వేలు డిడి రూపంలో కట్టి వేలంపాటలో పాల్గొనాలని అన్నారు. ఈ డిడి ని ఈనెల 14వ తారీకు వరకు కట్ట వచ్చునని తెలిపారు. మరిన్ని వివరాల కొరకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించండి. 9951335597, 70756774569, 9666699013, 7989154946, 9100906448.

# గోపాల్ నగర్ లో పట్టపగలే ప్లాట్‌ను కబ్జా చేసేందుకు యత్నించిన రౌడీ మూకలు

- ఇంట్లో సామాన్లు బయటపడేసి చంపేస్తామని బెదిరింపులు
- రాజకీయ నాయకుల అండదండలతో రెచ్చిపోతున్న రౌడీ మూకలు
- పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన యజమాని పాలడుగు నాగేశ్వరరావు



**కూకట్ పల్లి, జులై 12 (క్రైమ్ మిర్రర్) :** 20 సంవత్సరాలుగా మా స్వాధీనంలో ఉన్న మేము కొనుగోలు చేసిన ప్లాట్ ను పట్టపగలే దౌర్జన్యంగా రౌడీ ముఖాలతో వచ్చి రాజు యాదవ్ అతని అనుచరులు ఖబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారు.. అందులో ఉన్న రెండు గదుల్లో ఒకటి వాచ్ మెన్ నివాసం ఉంటుండగా అతన్ని అతని కుటుంబాన్ని చంపేస్తామంటూ బెదిరించి దౌర్జన్యంగా వారి సామాన్లను రోడ్డుపైకి విసిరేశారు. ఎంతో కాలంగా మియాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని గోపాల్ నగర్ లో గల మా ప్లాట్ నంబర్ 802 కు పూర్తి హక్కుదారులుగా రిజిస్టర్డ్ దస్తావేజుల ద్వారా కొనుగోలు చేసి గదులు నిర్మించి చుట్టూ ఫెన్సింగ్ (ప్రహరీ) ఏర్పాటు చూసుకోవడం జరిగింది. అంతే కాకుండా ఈ ప్లాట్ కు కరెంట్ కనెక్షన్, మున్సిపల్ టాక్స్, వాటర్ కనెక్షన్ ఎల్ ఆర్ యస్ తో అన్ని ఉండి నేను పొజిషన్ లో ఉన్నాను. గత ఫెబ్రవరి నెలలో కూడా ఇదే విధంగా బెదిరింపులకు దిగి కబ్జాకు యత్నించగా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అప్పటి పోలీసు అధికారులు సత్వరం స్పందించి చర్యలు తీసుకున్నారు. దీంతో తోకముడిచిన కబ్జాదారులు రౌడీ మూకలు తిరిగి శుక్రవారం మళ్లీ కొందరు రౌడీలను తీసుకొని వచ్చి మా ప్లాట్ లో నివాసం ఉన్న వాచ్మెన్ కుటుంబాన్ని బెదిరించి సామాన్లను రోడ్డుపై పాడేసి స్థలంలో తిష్ట వేయడానికి ప్రయత్నిస్తున్నారు. పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో సైబరాబాద్ కమిషనర్ మహంతి కి ఫిర్యాదు చేయడం జరిగింది. గతంలో రెండు సార్లు కబ్జాకు యత్నించిన రాజు యాదవ్ మళ్లీ తన అనుచరులు రౌడీలతో వచ్చి ఖబ్జా చేస్తున్నా పోలీసులు కనీసం చర్యలు తీసుకోవడం లేదు. రాజు యాదవ్ రాజకీయ అండదండలతో కబ్జాలకు పాల్పడుతున్న పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరించడం దారుణం. ఇప్పటికైనా పోలీసులు స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాను.

# బహుజన సమాజ్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జిగా గడ్డం వీరస్వామి






**గుండాల క్రైమ్ మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా:** బహుజన సమాజ్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా సమీక్ష సమావేశానికి జిల్లా అధ్యక్షులు బాసాని మహేందర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా బహుజన సమాజ్ పార్టీ సెంట్రల్ స్టేట్ కో– ఆర్డినేటర్ దాగిల్ల దయానంద రావు హాజరయ్యారు. శనివారం గుండాల మండలం పెద్ద పడిశాల గ్రామానికి చెందిన గడ్డం వీరస్వామి(సాహు)ని ఆలేరు నియోజక వర్గ ఇన్చార్జిగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నా మీద నమ్మకం ఉంచి నా ఎన్నికకు కృషిచేసిన బహుజన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు, నాపై మోపిన బాధ్యతను తూచా తప్పకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ.. కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా జోనల్ కోఆర్డినేటర్ కొంగరి బాలరాజు (పెరియార్), జిల్లా ఇంచార్జ్ గంధమల్ల లింగస్వామి, ఆలేరు,భువనగిరి నియోజక వర్గాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, జులై 12 (క్రైమ్ మిర్రర్) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని దత్తాత్రేయ కాలనీ సాయిబాబా టెంపుల్ వద్ద నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు ను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా అంచుల వద్ద మట్టి వేయాలని, మంచిగా క్యూరింగ్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, బ్రహ్మానంద గౌడ్, పి.ఎల్ ప్రసాద్, పోశెట్టిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 'అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

**క్రైమ్ మిర్రర్, తుర్కయంజాల్ :** అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యత పాటించాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సూచించారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 7, 8, 10, 11, 12, 20వ వార్డుల్లో రూ.8.46 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డితో కలిసి ఎమ్మెల్యే రంగారెడ్డి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుర్కయంజాల్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. రాష్ట్రంలోనే నెంబర్ వన్ పురపాలికగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించారు. తాను ఎమ్మెల్యే అయ్యాక మున్సిపాలిటీకి వందల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చామన్నారు. సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటికి ప్రాధాన్యమిస్తున్నామన్నారు. నూతన కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో మున్సిపాలిటీని నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్రెడ్డి యాదిరెడ్డి, గుండపల్లి ధన్‌రాజ్‌గౌడ్, కుంట గోపాల్‌రెడ్డి, మేతరి అనురాధ దర్శన్, కాకుమాను సునీల్, నారని కవితాశేఖర్‌గౌడ్, గుండా భాగ్యమ్మ ధన్‌రాజ్, పుల్లగుర్రం కీర్తనావిజయానంద్‌రెడ్డి, రేవల్లె యాదగిరి, కొంతం వెంకటరెడ్డి (జానీ), దాసరి సుధాకర్‌రెడ్డి, ఎల్మటి వెంకటరెడ్డి, పన్నాల మధు, పూజారి శంకరయ్యగౌడ్, చెక్క బాలనర్సింహా, బొక్క వంశీధర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి, డీఈ భిక్షపతి, ఏఈ చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్వో శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.





## యువ ఎలక్ట్రీషన్ & ప్లంబర్ నూతన కమిటీ ఎన్నిక

**సంస్థాన్ నారాయణపురం, జూలై 12(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మండల యువ ఎలక్ట్రీషన్%ఢ%ప్లంబర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా బైకని శంకరయ్య, ఉపాధ్యక్షులుగా రాపర్తి గోవర్ధన్, చుక్క వంశీ, ప్రధాన కార్యదర్శిగా సోలాపురం తులసీదాస్, బండి శ్రీను, కోశాధికారిగా పొట్ట గణేష్, జక్కిడి విజయ్, కార్యవర్గ సభ్యులుగా జనగాం గిరిబాబు, అచ్చిని రవి, మంచాల చంద్రయ్య, అఖిల్, హతిక్, చుక్క అశోక్, మొగుదాల సాయి, రాజు, రవి, జోహార్,దత్తు, లింగస్వామి, శికిలమెట్ల నితిన్,అచ్చిని ప్రవీణ్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికకు సహకరించిన మండల కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

## బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక

**క్రైమ్ మిర్రర్, తుర్కయంజాల్:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్‌లో బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా వి.శ్రీనునాయక్, అధ్యక్షుడిగా కె.రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా శ్యాంసుందర్, కోశాధికారిగా స్వామి, చీఫ్ అడ్వయిజర్‌గా జేత్యనాయక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభలో నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ 25 కాలనీల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు వెల్లడించారు. ఎస్టీల సమస్యల పరిష్కారానికి సంఘం కృషి చేస్తుందన్నారు. నూతన కాలనీల్లో మౌలిక సదుపాయల కల్పనకోసం అధికారులను, పాలకులను కలిసి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కల్యాణ్‌నాయక్, మంగ్లానాయక్, రమేష్, నూతన కార్యవర్గ సభ్యులు జైపాల్, మండ్ల నాయక్, వెంకటేశ్వర్లు, కృష్ణ, బీక్యానాయక్, భాషానగర్, బద్యనాయక్, రమేస్‌నాయక్, రాంలింగం, సూర్యనాయక్, లాల్‌సింగ్, హిమాలాల్, రమేష్, రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో ఊపందుకున్న బీసీ ఉద్యమాలు

- స్థానిక సంస్థల ఎన్నికలకు బీసీలు సంసిద్ధం కండి
- 42 శాతం రిజర్వేషన్ల హామీ కాంగ్రెస్ అమలు చేసి తీరాల్సిందే
- తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బీసీల రాజ్యమే
- బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమాలు ఊపందుకున్నాయని, బిసి నాయకులందరూ లక్ష పదవులు పొందడానికి సిద్ధంగా ఉండాలని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేష్ పిలుపునిచ్చారు. కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో బిసి నాయకులు పెద్దయ్య యాదవ్ ఆధ్వర్యంలో శనివారం నాగర్ కర్నూల్ జిల్లా బీసీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేష్ హాజరయ్యారు. బిసి రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న కోటి మంది బీసీ కార్యకర్తల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా బీసీ నాయకులతో ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బీసీ ముఖ్య నాయకుల రౌండ్ టేబుల్ సమావేశంలో దాసు సురేష్ స్థానిక బీసీ నాయకులు వెల్లడించిన పలు బీసీ నాయకత్వ నిర్మాణ సమస్యలపై చర్చించారు. ముఖ్య నాయకులతో కృష్ణా నదిపై నిర్మించిన పలు తాగు, సాగు నీటి ప్రాజెక్టులపై పాలమూరు జిల్లా ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో దాసు సురేష్ మాట్లాడుతూ.. 42 శాతం రిజర్వేషన్ల అమలు ద్వారా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అందుబాటులో ఉన్న 12,750 గ్రామ పంచాయితీలకు గాను ఉన్న సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబెర్, 560 మండలాల ఎంపీటీసీ, జెడ్పీటీసి, చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు గా అందుబాటులో ఉన్న రెండు లక్షల పదవులకు గాను లక్ష రాజకీయ పదవులను అందుకోవడానికి బీసీ నాయకులంతా సిద్ధం కావాలని దాసు సురేశ్ రాష్ట్ర బీసీ ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల హామీతో పాటు దాని అమలు బాధ్యతను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పైనే ఉంటుందని తేల్చి చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో రానున్నది బీసీల రాజ్యమే అని స్పష్టపరచారు..ప్రభుత్వం మంత్రివర్గ తీర్మానంతో తెస్తామంటున్న ఆర్డినెన్స్ ద్వారా న్యాయ సమస్యలు ఉత్పన్నమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ప్రధానిని కలవాలన్నారు. అవసరమైన రాజ్యాంగ సవరణ జరిగే వరకు ఢిల్లీని వీడకుండా బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని ఉగ్రరూపం దాల్చాలన్నారు. రాష్ట్ర క్యాబినెట్ అనుకూల నిర్ణయంతో రాష్ట్రంలో బీసీ రాజ్యాధికార ఉద్యమం ఊపందుకున్నదనీ, బీసీ రాజ్యాధికార ఉద్యమానికి మేమే ఓనర్లం అని తెలిపారు. బీసీ ఉద్యమానికి సహకరిస్తున్న అన్ని వర్గాలకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీలు కోరుకుంటున్నది సమాన అవకాశాలతో కూడిన ఆత్మగౌరవమనీ ఈ ప్రయాణంలో ఎవ్వరి అవకాశాలకూ గండి కొట్టే ఉద్దేశం తమకు లేదని తేల్చిచెప్పారు. రాజ్యాంగంలో రాసుకున్న సామాజిక న్యాయసాధన కోసం, సమానత్వం కోసం బీసీ రాజ్యాధికార సమితి కృషి చేస్తుండటం శుభ సూచకమని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సిందం విజయ్ గౌడ్ అభిప్రాయపడ్డారు. ఈ దిశగా బీసీల నాయకత్వ నిర్మాణాన్ని క్షేత్రస్థాయిలో చేపడుతూ ఇప్పటికే 30 జిల్లాలలో కమిటీలు పూర్తి చేయడం బీసీల రాజ్యాధికార ఉద్యమంలో నూతన శకానికి నాంధి పలుకుతున్నదన్నారు. బీసీలను రాష్ట్రంలో దేశంలో బలమైన రాజకీయ శక్తిగా మార్చడమే అంతిమ లక్ష్యంగా బీసీలు ముందుకు సాగాలన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో త్వరలో ఏర్పాటు అయ్యే నియోజకవర్గ, పట్టణ, డివిజన్, మండల, కమిటీలను పూర్తి చేయడానికి సంపూర్ణ సహకారాలను అందజేస్తామన్నారు. బీసీ రాజ్యాధికార సమితి ఆర్గనైజింగ్ సెక్రటరీ గండి వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మొన్నటి క్యాబినెట్ సమావేశంలో 42% రేజర్వేషన్ల అమలుకై ఆర్డినెన్స్ తీసుకువస్తామనటం శుభసూచకమనీ ఇది ఏ పార్టీ గొప్పతనం కాదనీ తమ సుదీర్ఘ పోరాట ఫలితమేనని తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో సర్పంచుల ఫోరమ్ చైర్మన్ జంగయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంజి శ్రీనివాస్, బీసీ సబ్ ప్లాన్ సాధన సమితి నాయకులు మేకల రాజేందర్, పైల్ల గోపాల్, మడదాకు సైదులు యాదవ్, బోడ పాండయ్య, బీసీ సీనియర్ నాయకులు కారే కృష్ణయ్య, పాలాది బాలరాజు, వంగూరి రాజేష్ గౌడ్, బీసీ రాజ్యాధికార సమితి తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల కమిటీ కన్వీనర్ రాచర్ల రాములు, రాష్ట్ర యువజన నాయకులు మడత కిషోర్, పొడకంటి సాయి, సట్ల ప్రభాకర్, వంగ రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలి.

- సర్పంచుల సంఘం జేపీసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్



**సంస్థాన్ నారాయణపురం, జూలై 12(క్రైమ్ మిర్రర్) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని సర్పంచుల సంఘం జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 15వ తేదీన హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే మహాధర్నా పోస్టర్‌ను నారాయణపురం మండల కేంద్రంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మాట తప్పి జీఓల ద్వారా ఎన్నికలు నిర్వహించాలని చూస్తే బీసీ వర్గాల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. బీసీ జనాభా సర్వే నిర్వహించాలని, 33 శాతం మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భిక్షం, వడ్డేపల్లి రాములు, సాగర్, ఉప్పల శీను, రసాల వెంకటేశ్, రాసాల ఆంజనేయులు, బద్దుల యాదగిరి, ఎస్కే జానీ పాల్గొన్నారు.

# సంఘ విద్రోహుల పేరిట చట్టాలా?

- రోహిత్ ఎస్సీ కాదు బిసి సామాజిక వర్గం..
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్...



**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ లోని హెచ్ సి యూ లో ఆత్మహత్య చేసుకున్న వేముల రోహిత్ పేరు మీద చట్టం తీసుకువస్తామని మంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్, జిల్లా ఉపాధ్యక్షులు అనుమల్ల కృష్ణహరి పేర్కొన్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన నాగరాజు అనే వ్యక్తి ఇస్లాం మతానికి చెందిన మహిళను పెళ్లి చేసుకుంటే కుల వివక్ష మత వివక్షతో హైదరాబాద్ నడిబొడ్డున కత్తులతో దాడి చేసి హత్య కాబడిన వ్యక్తి పేరు మీద చట్టం తీసుకురావాలని నిజామాబాదు జిల్లాలో ఒకే కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న దళిత యువకుడు ఇస్లాం యువతి అయిన సహోద్యోగులు కార్యాలయ పని నిమిత్తం ఒకే వాహనంపై వస్తే అతి కిరాతకంగా దాడి చేసి కుల, మత వివక్షకు గురైన వారి పేరు మీద చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. రోహిత్ కుటుంబంలోనే కుల వివక్ష లేదని రోహిత్ తండ్రి ఒడ్డెర సామాజిక వర్గానికి తల్లి ఎస్సీ సామాజిక వర్గానికి చెందినవారని భారతీయ సంప్రదాయం ప్రకారం తండ్రి కులం వర్తిస్తుంది అని కాంగ్రెస్ నాయకులే బాహటంగా చెప్పినప్పుడు ఇంకా కుల వివక్ష ఎక్కడుందని ప్రశ్నించారు. ఉత్తరప్రదేశ్ లో ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన యువతి భూమి తాగాదాలకు సంబందించి ఆత్మహత్య చేసుకుంటే పీసీసీ హోదాలో ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ హోదాలో రేవంత్ రెడ్డి ప్రత్యేక విమానంలో వెళ్లి పరామర్శించిన వారు హైదరాబాద్ నడిబొడ్డున హత్యకు గురైనా నాగరాజు విషయంలో నిజామాబాదులో దళిత యువకుడిపై దాడి విషయంలో ఎందుకు స్పందించలేదని ఉత్తర ప్రదేశ్ లో వారు మాత్రమే దళితులు తెలంగాణా వారు దళితులు కారా అని ప్రశ్నించారు. తెలంగాణాలో దాడులు చేసిన వారు ముస్లింలు అని స్పందించలేదా ముస్లింలు కాంగ్రెస్ పార్టీకి ఏమైనా మేనల్లుళ్ళు అవుతారా అని ఎద్దేవాచేశారు. కమ్యూనిస్ట్ భావజాలం కలిగిన వేముల రోహిత్ అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకోవాలని యూనివర్సిటీ యాజమాన్యం నిర్ణయిస్తే దానికి బీజేపీ చీఫ్ రామచంద్ర రావుకు ఏమిటి సంబంధం అన్నారు. వేముల రోహిత్ ఆత్మహత్య చేసుకుంటే హెచ్ సి యూ కు ప్రత్యేక విమానంలో వచ్చిన రాహుల్ ఇస్లాం మతానికి చెందిన కొందరు దళితుడైన నాగరాజును అతికిరాతంగా నడిరోడ్డుపై నరికి చంపితే ఎందుకు పరామర్శించలేదని అన్నారు. ఎందుకంటే రోహిత్ కమ్యూనిస్ట్ కాబట్టి వచ్చాడని నాగరాజు హిందువు కాబట్టి రాలేదని స్పష్టం అవుతుందని అన్నారు. ఈసమావేశంలో బీజేపీ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్ నాయకులు జున్ను రాజేందర్ తదితరులు పాల్గొన్నారు..

## ఆషాడ మాసం.. మహిళల గోరింటాకు సంబరాలు





**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ఆషాడ మాసం సందర్భంగా కల్వర్తి పట్టణంలోని విద్యానగర్ భగత్ సింగ్ కాలానికి చెందిన మహిళలు గోరింటాకు పెట్టుకొని ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఆషాడ మాసంలో మహిళలు ఎంతగానో ఇష్టపడే గోరింటాకును ఒకరి చేతికి ఒకరు వివిధ డిజైన్లలో వేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆషాడ మాసంలో గోరింటాకు వేసుకోవడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని, మహిళలు అందరూ ఒకే వేదికలో గోరింటాకు వేసుకోవడం ఐక్యతకు నిదర్శనమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలను మరోసారి మోసం చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ఒబీసీ మోర్చా మండల నాయకుడు -గుండె మల్లేష్ యాదవ్



**సంస్థాన్ నారాయణపురం, జూలై 12(క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు బీసీలకు వి దా్య , ఉ దో్య గ రాజకీయాలలో 42% రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్ లో హామీ ఇచ్చి, అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల ఓట్లకోసం ఆర్డినెన్స్ పేరుతో మరోసారి బీసీ సమాజాన్ని మోసం చేయాలని ప్రయత్నిస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ చట్టబద్దతతో తీసుకువచ్చి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని ఆర్డినెన్స్ ల పేరుతో ఆగమాగం కావద్దని బీసీ సమాజాన్ని మరోసారి అటకెక్కించే ప్రయత్నం మానుకొని ఓటు బ్యాంకు రాజకీయాలకు స్వస్తిపలకాలని భారతీయ జనతా ఓబీసీ మోర్చా డిమాండ్ చేస్తుంది బీసీలకు 42% చట్టబద్ధమైన రిజర్వేషన్లు తో కాకుండా ఆర్డినెన్స్ లతో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే కాంగ్రెస్ పార్టీ ఆలోచన మానుకోవాలని బారతీయ జనతా ఓబిసి మోర్చా డిమాండ్ చేస్తుంది ఆరు నెలలు కులగణన పేరుతో కాలయాపన చేసి ఇప్పుడు ఆర్డినెన్స్ తీసుకోవచ్చి ఎన్నికలు నిర్వహిస్తానని చేప్పడం సిగ్గుచేటు 42 శాతం చట్టబద్ధమైన రిజర్వేషన్లు అమలు చేయకుండా బీసీలను మోసం చేయాలని చూస్తే స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని బీసీలు బొందపెట్టడం చెప్పడం ఖాయమని బీజేపీ ఒబీసీ మోర్చా నాయకుడు మల్లేష్ యాదవ్ అన్నారు.

## బాధిత కుటుంబానికి ఉప్పల ట్రస్ట్ ఆర్థిక సాయం



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** మండల పరిధిలోని మార్చాల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయిన కల్వకుర్తి చెన్నమ్మ కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తలకొండపల్లి మాజీ జడ్పీటిసి ఉప్పల వెంకటేష్ స్థానిక నాయకుల ద్వారా ఆర్థికసాయం అందజేశారు. మాజీ ఎంపిటిసి కడల సంతోస మల్లేశ్, మాజీ వార్డు సభ్యులు డొక్కా లింగం, కల్వకుర్తి మండల టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు వట్టేపు కిషోర్, ఎమ్మార్పీఎస్ నాయకులు పెరుమల్ల విజయ్, డొక్క చంద్రయ్య, వట్టేపు విష్ణు కల్వకుర్తి శ్రీశైలం, మల్లేష్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## జిల్లా మండల కమిటీల ఏర్పాటుకు విస్తృత స్థాయిలో కసరత్తు

- కాంగ్రెస్ పార్టీలో పనిచేసే నాయకులకు గుర్తింపు
- టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

**కూకట్ పల్లి, జులై 12 (క్రైమ్ మిర్రర్) :** కాంగ్రెస్ పార్టీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఇందులో భాగంగా కామారెడ్డి జిల్లా పరిధిలోని జుక్కల్, ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్ శనివారం పర్యటించారు. జిల్లా, మండల కమిటీల ఏర్పాటుకు అయిన స్థానిక నాయకులతో కలిసి విస్తృత కసరత్తు చేశారు. పార్టీ కోసం పనిచేసే నాయకులను కొందరి ఎంపిక చేసి అధిష్టానానికి పంపించారు. అధిష్టానం నిర్ణయం మేరకు త్వరలో నూతన కమిటీలను ప్రకటిస్తామని ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు. నాయకులు అజ్మతుల్లా, ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు కైలాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# యువతను రాజకీయంగా ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్..

**యూత్ కాంగ్రెస్ నవాబ్ పేట్ మండలాధ్యక్షులు తలారి శేఖర్..**



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** చదువుతోపాటు మంచి చెడులు రాజకీయాలు తెలుసుకోవాల్సిన అవసరం యువతపై ఉంది కాబట్టి యువత రాజకీయాల్లోకి రావాలని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం యూత్ కాంగ్రెస్ రూపంలో యువతను ప్రోత్సహిస్తుందని నవాబ్ పేట్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్ అన్నారు.శనివారం ఆయన క్రైమ్ మిర్రర్ దిన పత్రికతో మాట్లాడుతూ కాంగ్రెస్? ప్రజాప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని యూత్ కాంగ్రెస్ గ్రామాల అధ్యక్షులు,నాయకులు,కాంగ్రెస్ ప్రభుత్వ సభ్యుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తూ ప్రభుత్వం నుండి వచ్చిన ప్రతీ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు.కాంగ్రెస్ పాలనలోనే అర్హులైన వారికి సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ,రైతు భరోసా నిధులు విడుదల చేసి అన్నీ వర్గాల ప్రజలకు లబ్ది నందిస్తుందని చెప్పారు.అదేవిధంగా మండలంలో ప్రతి గ్రామంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నియమిస్తుందని,ముఖ్యంగా యువత రాజకీయాల్లోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహిస్తుందని తెలిపారు. 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయసు కలిగిన గ్రామస్థాయి, బూత్ స్థాయిలో యూత్ కాంగ్రెస్ పదవుల భర్తకి సలహాలు జరుగుతున్నాయని అన్నారు. యువతకు మాత్రమే ఈ బాధ్యతలు అప్పగించడం జరుగుతుందని చెప్పారు. దీని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువత కీలకంగా మారాలని వారు తెలిపారు.

# ఆర్‌సీఐలో చిరుతపులుల సంచారం..



హైదరాబాద్: హైదరాబాద్ శివార్లలోని బాలాపూర్‌లో చిరుత పులుల సంచారం కలకలం సృష్టించింది. బాలాపూర్‌లోని రీసెర్చ్ సెంటర్ ఇమారత్‌లో రెండు చిరుతలు తిరుగుతున్నాయని అధికారులు తెలిపారు. రెండు రోజుల క్రితం అక్కడ పనిచేసే వాచ్‌మెన్ చూశారని, అవి చిరుతపులుల్లా ఉండటంతో అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో ఆర్‌సీఐ లోపల అటవీ సిబ్బంది తనిఖీ చేపట్టినప్పటికీ వాటి జాడ కన్పించలేదు. ముందు జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని ఉద్యోగులకు సూచించారు. కాగా, ఆర్‌సీఐ ప్రాంగణంలో రెండు చిరుత పులులు తిరుగుతున్నాయన్న సమాచారంతో అప్రమత్తంగా ఉండాలని ఆర్‌సీఐలోని డిఫెన్స్ ల్యాబ్ స్కూల్ ప్రిన్సిపల్ విద్యార్థుల తల్లిదండ్రులకు నోటీసులు జారీచేశారు. పిల్లలను ఒంటరిగా బయటకు పంపించకూడదని తెలిపారు. కాగా, అవి చిరుత పులులా లేదా మరే ఇతర జంతువులా అనే తేల్చే పనిలో పోలీసులు, అటవీ అధికారులు నిమగ్నమయ్యారు. ఇందులో భాగంగా ట్రాప్ కెమెరాలు, బోన్‌లు ఏర్పాటు చేశారు. పరిసర ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# జాతీయ డైరెక్టర్‌గా కుంభం శ్రీనివాస్ రెడ్డి నియామకం

**శుభాకాంక్షలు తెలిపిన పలువురు నేతలు**



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** గత ఏడాది కాలంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర( డిసిసిబి ) బ్యాంక్ చైర్మన్ గా పనిచేస్తున్న కుంభం శ్రీనివాస్ రెడ్డి నాఫ్స్కాబ్ ( నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ ) డైరెక్టర్ గా నియామకమయ్యారు. ఈ మేరకు శనివారం నాడు నాఫ్స్కాబ్ మేనేజింగ్ డైరెక్టర్ బీమా సుబ్రహ్మణ్యం ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రగతి బాటలో పయనింపజేసేలా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి కృషి చేస్తున్న నేపథ్యంలో ఆయనకు తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం కల్పించారు.ఢిల్లీ కేంద్రంగా ఉండే నాఫ్స్కాబ్ కో-ఆపరేటివ్ బ్యాంకుల నుంచి రైతుల సంక్షేమం కోసం తీసుకునే నిర్ణయాలలో డిసిసిబి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి జాతీయ సాయి డైరెక్టర్ గా ఇకనుంచి కీలక భూమిక పోషించనున్నారు. డిసిసిబి చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన నుండి కుంభం శ్రీనివాస్ రెడ్డి పాలకవర్గ సభ్యులతో పాటు అధికారులు ఉద్యోగులతో సమన్వయం చేసుకుంటూ రైతుల సంక్షేమం కోసం అనేక ముఖ్యమైన నిర్ణయాలు తీసుకొని నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ను 3 వేల కోట్ల టర్నోవర్ కు తీసుకువెళ్లారు. అదేవిధంగా ఇటీవల లండన్ లో జరిగిన అంతర్జాతీయ కో-ఆపరేటివ్ సదస్సులో నాలుగు రోజులపాటు రాష్ట్రం తరఫున పాల్గొన్నారు. ఆయా దేశాలలో కో-ఆపరేటివ్ బ్యాంకుల తరఫున జరుగుతున్న సంక్షేమ పథకాలను ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం కోసం ప్రణాళికలను రూపొందించారు. మారుమూల ప్రాంతమైన నల్లగొండ జిల్లా మునుగోడు మండలం కల్వకుంట్ల గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి ప్రతి ఒక్కరి తో వినయ, విధేయతతో ఉంటూ తన జీవనం కొనసాగిస్తుంటాడు. నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆయన ప్రభుత్వ పాఠశాలలకు కాలినడక వెళ్లి విద్యను అభ్యసించి కొన్ని సంవత్సరాల పాటు జర్నలిస్టుగా పనిచేశాడు.ఆ పాత్రికేయ వృత్తి తన బంగారు భవిష్యత్తుకు బాటలు వేసింది. తనకు పరిచయమైన వారితో స్నేహంగా ఉంటూ ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అవసరమైన సహాయ సహకారాలను తీసుకునేవాడు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజకీయ రంగ ప్రవేశం చేసిన 2009లో శ్రీనివాస్ రెడ్డి రాజకీయాలకు వచ్చి రాజగోపాల్ రెడ్డికి నమ్మిన బంటుగా ఉంటూ ఆయన సూచనల ప్రకారం రాజకీయాలలో చురుగ్గా కొనసాగుతున్నాడు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే మునుగోడు పిఎసిఎస్ ఎన్నికలు జరిగినప్పుడు కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి మొత్తం 13 డైరెక్టర్ల స్థానాలకు 12 స్థానాలు గెలిపించుకొని మునుగోడు పిఎసిఎస్ చైర్మన్ గా ఎన్నికయ్యాడు. అంతేకాకుండా అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఏకైక డిసిసిబి డైరెక్టర్గా కూడా ఎన్నికయ్యాడు. గత ఏడాది క్రితం ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గా ఎన్నికై రైతు సంక్షేమం కోసం తీసుకుంటున్న నిర్ణయాలా ఆధారంగా ఆయనను జాతీయస్థాయిలో నాఫ్స్కాబ్ డైరెక్టర్ గా నియమించడం పట్ల పాలకవర్గ డైరెక్టర్లతోపాటు, అధికారులు ఉద్యోగులు ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాఫ్స్కాబ్ డైరెక్టర్గా నూతనంగా నియమించబడిన కుంభం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తనను నియమించిన మేనేజింగ్ డైరెక్టర్ బీమా సుబ్రహ్మణ్యం కు కృతజ్ఞతలు తెలిపారు. తాను ఈ పదవితో ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలో జాతీయస్థాయిలో కో-ఆపరేటివ్ వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తనకి ఈ పదవి వరించడానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, ఉత్తంకుమార్ రెడ్డికి, తుమ్మల నాగేశ్వరరావు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు.

# అర్చక, పౌరోహితులకు సత్కారం..

**సామాజిక సమరత శిక్షణా కార్యక్రమానికి వందల మంది హాజరు**

**కులాలు వర్గాలెన్నున్నా,తల్లి భారతి మనకొకటే అనే సందేశం**

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 12 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో సామాజిక సమరత వేదిక తెలంగాణ రాష్ట్ర కార్యాశాల రాష్ట్ర అధ్యక్షులు అప్పాల ప్రసాద్ జి,రాష్ట్ర ప్రధాన కార్య దర్శి దామోదర రెడ్డిల ఆధ్వర్యంలో శనివారం శిక్షణ తరగతులను నిర్వ హించారు.శిక్షణ తరగతులలో ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,వివేకానంద స్వామి చిత్రపటాలకు పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వల చేశారు.అనంతరం సమరతా బాధ్యులు సమరత సందేశాన్ని అందించారు.కులాలు వర్గాలెన్నున్నా, భాష యాసలు ఎన్నున్నా,పై పై భేదలె న్నున్న,మనలో ఏకత్వం ఒకటి,నీవు నేను వారు వీరు అంతా కలిసి మన మొకటే కొలిచే దేవతలెందరు వున్నా-తల్లి భారతి మనకొకటే, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి సమరత సామాజిక శిక్షణ తరగతులకు హాజరైన కార్యకర్తలకు సందేశాన్ని అందించారు.

అనంతరం మిత అయ్యాళ్వార్ వార్ (నిత్య వైష్ణవ సాంప్రదాయ) అర్చక, పురోహితులు పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లు, తుమ్మ కొమ్మ వెంకటేశ్వర్లు,తోకల నర్స దాసు,సుంకె.సాయినాథ్,చెవుల వెంక టనారాయణ,రమణ శఠగోపం జానకి లతో సామాజిక సమరత రాష్ట్ర అధ్య క్షుడు అప్పాల ప్రసాద్ జి,కార్యవర్గం పెద్దల చేతుల మీదుగా సమరత సందేశ జ్ఞాపీకలను అందించి చిరుసత్కారంచే శారు.ఈ శిక్షణా శిబిరానికి వివిధ జిల్లాల నుండి వచ్చిన సామాజిక సమరత కార్య వర్గం సభ్యులు మాట్లాడుతూ గ్రామా లు,పట్టణాలు,పల్లె గ్రామాలను సంద ర్శించి భజనలు,దైవ పూజలు నిర్వహిస్తు అనుభవాలను ప్రజలంతా ఒకటే కులాల మతాలకు అతీతంగా మనమంతా ఒకటే ననే సందేశాన్ని అందించారు.ఎస్సీ,ఎస్టీ బీసీ హాస్టల్ లలో విద్యార్థులతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సిద్ధాంతాలను పంచు కున్న అనుభవాలను పంచుకున్నారు. సామాజిక సమరత శిక్షణలు రెండు రో జులు కొనసాగుతాయని,ఈ శిక్షణ తరగ తులు ఉదయం ఎనిమిది నుండి ప్రారం భమై సాయంకాలం ఆరు గంటల కొన సాగింది.శిక్షణ తరగతులకు వివిధ జిల్లాల నుండి వచ్చిన సామాజిక సమరత కార్యకర్తలకు పెద్దలకు ఉదయం టిఫిన్ మధ్యాహ్నం అన్న ప్రసాదం అందజేశారు. ఈ శిక్షణ తరగతులకు సుమారు ఐదు వందల మంది సామాజిక సమరత కార్యకర్తలు పాల్గొన్నారు.

